తుమ్మపాల పూర్వ విద్యార్థులు కలయిక

విశాలాంధ్ర - అనకాపల్లి : మండలంలోని!తుమ్మ పాల జిల్లా పరిషత్ స్కూల్లో 1998 - 1999 బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు కలయికకు అదే స్కూల్ వేదిక అయింది. వివిధ ప్రాంతాల నుంచి తుమ్మ పాల స్కూల్లో చదువుకోడానికి వచ్చి పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు అయిన సందర్భముగా తుమ్మపాల జడ్పీహెచ్ స్కూల్లో సుమారు 80 మంది తో గెట్ టుగెదర్ ఏర్పాటు చేశారు.వ్యాపార ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరూ ఒకే చోట చేరి వారు చదువుకున్న రోజులు, గడిపిన క్షణాలు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయండి

జిల్లా గౌరవ అధ్యక్షుడు వై.ఎన్.భద్రం

విశాలాంధ్ర - అనకాపల్లి : ఈ నెల 1, 2, 3, తేదీలలో విశాఖ పట్నంలో జరుగుతున్న ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు వైఎన్ భద్రం పిలుపునిచ్చారు. మామిడిపాలెంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. నిరంతరం కార్మిక సమస్యల పరిష్కారం కోసం అలుపెరిగిన పోరాటాల చేస్తున్న ఘనచరిత్ర కలిగిన ఏఐటీయూసీ సమావేశాలలో జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్జిత్ కౌర్, రాష్ట్ర ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి.ఓబులేసు జాతీయ ఉపాధ్యక్షులు కామ్రేడ్ డి.ఆదినారాయణ తదితరులు పాల్గొంటున్నారు. మూడో తారీఖున విశాఖ సరస్వతి జంక్షన్ నుండి మహా కార్మిక ప్రదర్శన ప్రారంభమై జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ బహిరంగ సభ నిర్వహించ నున్నారని దేశం నలుమూలల నుండి నాయకులు రానున్నారని ఈ సమితి సమావేశాలను జయ ప్రదం చేయాలని భద్రం కోరారు. సమా వేశంలో సంఘం అధ్యక్షులు గోపాలం మహాలక్ష్మి నాయుడు, అరిగాఅప్పలకొండ, మిర్తి పాటి కాశప్పారావు, పీల వెంకట్రావు, సిహెచ్ అప్పలనాయుడు, కార్మిక నాయకులు చెల్లూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 3న విశాఖలో జరిగే ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం సందర్భంగా ఈ నెల మూడో తేదీన విశాఖలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మికులకు ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపునిచ్చారు. మండలంలోని మూలపేట గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోన లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో గుర్తింపు పొందిన సంఘాలతో సంక్షేమ బోర్డు పాలకవర్గాన్ని నియమించాలని పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామం సంఘం కార్యదర్శి మారేడి పూడి సత్య నారాయణ, ఉపాధ్యక్షుడు చిన్ని సత్తిబాబు, సహ కార్యదర్శి చిన్ని గణేష్, నాయకులు గుమ్మాల నాగేశ్వరరావు,ఉప్పిలి ఆదినారాయణ, పల్ల నర్సింగరావు, బర్నికాన సత్తిబాబు,గులివిందుల రాము నాయుడు, తోట రమణ, చిన్ని చిన్న, శ్రీను, తోట రాజు, ఉప్పిలి శేషు, అప్పారావు పాల్గొన్నారు.

నేడు మెగా వైద్య, రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పరవాడ : రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సోమ వారం ఈ.భోనంగి పంచా యితీ పరిధి గౌతు లచ్చన్న కూడలిలో మెగా వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యధర్శి బుగిడి రామగోవిదంరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల జనసేన నాయకులు, గోవిందరావు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గటంల వరకు శిబిరం జరుగుతుందన్నారు. జనసైనికులు, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శిబిరాన్ని జయప్రదం చేయాలని గోవిందరావు కోరారు.

ప్రారంభమైన వాసవి క్లబ్ వారోత్సవాలు

విశాలాంధ్ర - చోడవరం : వాసవి క్లబ్ వారోత్సవాలు సందర్భంగా ఆదివారం నుండి ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం చైర్మన్ కలగర్ల శేషగిరి రావు తెలియజేసారు. కె. చంద్రశేఖర గుప్తా జయంతి సందర్భంగా సెప్టెంబర్ ఒకటి నుండి ఏడు వరకు ప్రతీ ఏటా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు పూసర్ల కిరణ్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక పత్రిక ప్రతినిధుల (విలేఖర్లు)ను ఘనంగా సత్కరించారు. ఈ వారం రోజులు వివిధ వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వాసవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ అర్చనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం, రెండవ రోజున సోమవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ కార్యాదర్శి పెన్నం రాజు, కోశాధికారి కొల్లూరు సాయి సంతోష్ కుమార్, ఏ.శ్రీనివాసరావు, సత్యవరపు శ్రీను, కె.కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్‌పురం హైస్కూల్లో జనసేన నాయకులు శ్రమదానం

విశాలాంధ్ర - గొలుగొండ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏఎల్‌పురం జిల్లా పరిషత్ హై స్కూల్లో క్లీన్ ఆంధ్ర క్లీన్ ఆంధ్ర నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు అనంతరం నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ రాజన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2 పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని పై కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు అలాగే పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి రాష్ట్రంలో గ్రీన్ కవర్ 50% మేరకు ఉండేలా ప్రణాళికలు చేస్తామని ప్రకటించారన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు అలాగే గ్రీన్ ఆంధ్ర క్లీన్ ఆంధ్రాలో భాగంగా పరిసరాలు పరిశుభ్రతకు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జనసేన పార్టీ నాయకులు రేగుబళ్ళ సాంబమూర్తి (శివ) మండల అధ్యక్షులు గండం దొరబాబు సలాదుల ప్రసాదు దుంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరికి పుష్కలంగా నీరు

విశాలాంధ్ర - కే కోటపాడు : గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చెరువులు పూర్తిగా నిండిపోయి కళకళలాడుతున్నాయి. ఇప్పటికే పల్లపు ప్రాంతాల్లో వరి నాట్లు పూర్తయ్యాయి . మెట్ట ప్రాంతాల్లో వరి నాట్లు వేయడానికి వర్షాలు దోహదపడ్డాయి. ఈ ఏడాది ప్రారంభంలో వర్షాలు సకాలంలో కురువక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురయ్యారు. అనేకమంది నాట్లు వేయకుండా ఆగిపోయారు. నీటి వసతి ఉన్నచోట్ల బోర్లు కింద నాట్లు వేశారు. రైవాడ రిజర్వాయర్ నీరు ఈ మండలం మేడిచర్ల , రొంగలి నాయుడుపాలెం పంట పొలాలకు రావలసి ఉన్నా ఏనాడు సకాలంలో రాదు. చిట్ట చివరి గ్రామాలైన వీటికి కాలువలు ద్వారా నీరు రావాలంటే ముందుగా దేవరాపల్లి మండలంలో ఉన్న పంట పొలాలకు నీరు చేరిన తర్వాతే ఇక్కడికి వస్తుంది. దీంతో అదును దాటి పోతుందని రైతులు ఆవేదన చెందుతుంటారు. ప్రస్తుతం కురిసిన వర్షాలు ఇప్పటికే నాట్లు వేసిన పంట పొలాలకు పుష్కలంగా నీరు అందినట్లయింది. ఈ మండలంలో 2379 హెక్టార్లలో వరి నాట్లు వేయవలసి ఉండగా ఇప్పటివరకు 2300 హెక్టార్లలో పూర్తయినట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. చెరువుల్లో నీరు పుష్కలంగా ఉండటంతో వరి పంటకు ఎటువంటి ఢోకా ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇక ఏమైనా అధిక వర్షాలు కురిసినట్లయితే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఎరువులు పురుగు మందులు వ్యవసాయ శాఖ సూచనలు అనుసరించి వాడాలని అధికారులు రైతులకు చెబుతున్నారు.

ఇందిరాకాలనీలో వర్షం నీరు తొలగింపు

విశాలాంధ్ర - పాయకరావుపేట : కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని ఇందిరాకాలనీలో వర్షం నీరు నిల్వ ఉండిపోవడంతో నీటిని మళ్లించే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. వర్షాలకు ఇందిరాకాలనీ ముంపుకు గురైంది. వర్షం నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇందిరాకాలనీ ముంపుకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లారు. హెూం మంత్రి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరాకాలనీలో నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు ఎంపీడీవో సాంబశివరావు, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి సి. హెచ్.ఆర్.కే. వర్మ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎన్నాళ్ళ నుంచో పూడుకుపోయిన కాలువను జెసిబితో పూడిక తీయించారు. పూడిక తీయించిన కాలువ గుండా వర్షం నీరు భూమి కాలువలోకి మళ్లించారు. స్థానిక నాయకులు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, గారా ప్రసాద్, పల్లా విలియం కేరి, ఇంజరపు సూరిబాబు, తాటిపాక లోవరాజు, వేములపూడి అప్పారావు, ఐ.ఎన్.మూర్తి, బోడపాటి శ్రీను, సలికే రమణ, ఎమిలి దుర్గాప్రసాద్, పెదపాటి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్‌కు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర - అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్, జిపిఎస్, యూ.పీ.ఎస్.కు వ్యతిరేకంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరానత్రినాద మాట్లాడుతూ. గత ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తామని రద్దు చేయలేదు సరి కదా జిపిఎస్‌ని తీసుకురావడం చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి అయిన సల్మాన్ రాజు గారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఒ.పి.ఎస్.ను పునరుద్ధరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కే.కే.ఎల్.ఎన్ ధర్మారావు మాట్లాడుతూ. ప్రభుత్వం సిపిఎస్ అని రద్దు చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయవలసి వస్తుందని అందువలన సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. సిపిఎస్ జిపిఎస్ యుపిఎస్ కాకుండా ఒ.పి.ఎస్ ముద్దు,ఓ.పి.ఎస్. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా అందువలన ఓపిఎస్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోసబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్ లు,జిల్లా ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసరావు, బి దేముడు బాబు, ఎం.డి.కే జయలక్ష్మి ,దొర, పడాల అప్పారావు, ఎన్ సన్యాసినాయుడు, కె.శ్యాం కుమార్, డి.నూకేష్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎమ్. రామ్మూర్తి,ఆల్లరవికుమార్, జిల్లాలోగల మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - మాడుగుల : ఆసుపత్రి కార్మికుల కనీస సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆంధ్ర మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సానిటేషన్ సెక్యూరిటీ పెస్ట్ కంట్రోల్ కార్మికులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకురాలు యాళ్ల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కార్మికులకు పెరిగిన వేతనాలు తక్షణమే చెల్లించాలని అన్నారు. గత 5నెలలుగా వేతనాల కోసం దశల వారిగా వేతనాలు ఉద్యోగ భద్రత కోసం శాంతియుత పద్ధతిలో నిరసనలు ధర్నాలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. సూపర్వైజర్లకు ఉన్న బకాయిలను ఈనెల 15లోగా చెల్లించాలని జీవోల ప్రకారం వేతనాలు పెంచాలని అన్నారు. లేనిపక్షంలో ఈనెల 15 తర్వాత విధులు బహిష్కరణ వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో నక్క కాయమ్మ యలమ్మ లక్ష్మి తాతబాబు అసరయ్య ప్రసాద్ కనకా ఈశ్వరరావు పెంటరావు అరుణ్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్‌లపై చేపల వ్యాపారంతో ట్రాఫిక్ ఇబ్బందులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలోని తాండవ నది వంతెనపై చేపల వ్యాపారాలతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పట్టణంలో చేపల మార్కెట్ ఉన్నప్పటికీ చాలా మంది తాండవ నది వంతెన ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో చేపలు కొనుక్కునే వాళ్లంతా అక్కడకు గుంపులుగా చేరడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నాయి. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ అధికారులు, పోలీసులు పలు పర్యాయాలు చేపల అమ్మకాలు చేయవద్దని చెప్పినప్పటికీ వ్యాపారస్తులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని చేస్తున్న వ్యాపారాలను నిలిపి వేసి, ట్రాఫిక్ సమస్యలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అధికార ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర - చోడవరం : 2024 ఎన్నికల్లో సిఎల్. పిఎస్. ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వారు కోరుతున్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సి.పి.ఎస్) పరిష్కారం కోరుతూ, పాత పెన్షన్ విధానమే కొనసాగించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘం (ఏ.పి.సి.పి.ఎస్.ఈ.ఏ) ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నేతలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ 2015 నుండి రాష్ట్రంలో సి.పి.ఎస్. ఉద్యోగులు పాత పెన్షన్ విధానం అమలు కోసం పోరాడుతున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో సి.పి.ఎస్ సమస్యకు పరిష్కారం చూపుతామని, ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలియజేసారు. దీంతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఎన్నికల్లో ప్రస్తుత అధికార ప్రభుత్వానికి అండగా నిలిచారని తెలియజేసారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు కు ఆమోదయోగ్యమైన (ఓ.పి.ఎస్.) పాత పెన్షన్ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిదిగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాల్సిందిగా వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం విశాఖ అధ్యక్షులు గూనూరు శ్రీను, ప్రధాన కార్యదర్శి దేముడుబాబు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు సూర్యప్రకాష్, సింహాద్రి, గౌషబాబా, శేఖర్ పాల్గొన్నారు.

గుండుపాలలో ఏపీ రైతు సంఘం డిమాండ్స్ దినోత్సవం

విశాలాంధ్ర - గొలుగొండ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ దినోత్సవం మండలంలో గుండు పాల గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మరియు బాబులు జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవ సాయం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనేడు మాట్లాడుతూ నేలతల్లిని నమ్ముకున్న రైతులకు పెట్టుబడి లేక అనేక కష్టాలు పడుతున్నారని అన్నారు పండించే పంట నుండి భూమి హక్కు పత్రాలు వరకు రాజకీయ ప్రభుత్వ అధికారుల దందాలతోటి అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతాంగంపై జాలి దయ తో ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రచారానికి ఆర్బికే లోరైతులకు ఉపయోగపడే స్టాకు ఎప్పుడు ఉండేది కాదన్నారు రీ సర్వే పేరుతో చదివేరాలతో రైతాంగాన్ని మోసం చేశారు. అని పట్టా పాస్బుక్కులపై బొమ్మల పేరుతో గారడీలు చేసేరన్నారు రకరకాల పథకాలు పేర్లతో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి ప్రజలను మోసం చేసేందుకు జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దించారన్నారు ఇటువంటి పరిస్థితి ని గమనించి గత ప్రభుత్వ పాలన దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వము మంచి ఆలోచనలు చేసి రైతులు పెట్టుబడులు పెట్టుకునే సమయంలో రైతాంగానికి తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జి గిరిబాబు సింగంపల్లి రాజబాబు మర్రి రాములు సంబారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను మర్చిపోయారా ... మత్స్యకార భరోసా ఏది ..?



విశాలంధ్ర - అచ్యుతాపురం : ప్రాణాలు పణంగా పెట్టి సముద్రంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులు తుపాన్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఇప్పటికైనా మత్స్యకార భరోసా పంపిణీ చేసి ఆదుకోవాలని మాజీ ఉప సర్పంచ్ , జిల్లా మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఏప్రిల్ 14 నుంచి జూన్ 15 వరకు చేపల వేట నిషేధాన్ని అమలు చేస్తున్నాయని, గత వైసిపి ప్రభుత్వంలో వేట నిషేధంకు సంబంధించి 10 వేలు ఇచ్చేవారన్నారు . కూటమి ప్రభుత్వం వస్తే 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన, ఇచ్చిన ఎన్నికలు హామీను మర్చిపోయారన్నారు. చేపల వేట నిషేధం కాలం పూర్తియి రెండున్నర నెలల కావస్తున్నా, ప్రభుత్వం మర్చిపోవడం చాలా బాధాకరమని, వేట నిషేధం డబ్బులు ఎప్పుడు పడతాయాని మత్స్యకారులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పుడు ఆకస్మాత్తుగా కురుస్తున్న భారీ వర్షాలు, పెను తుపాన్‌తో మత్స్యకారులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మత్స్యకార భరోసా వెంటనే విడుదల చేసి మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

గొలుగొండ గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర - గొలుగొండ : మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ గురుకుల కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరారు పాఠశాలలో శిథిలావస్థలో భవనాలు స్టోర్ రూములు కిచెన్ రూములు దర్శనమిస్తున్నాయని కొద్దిపాటి వర్షానికి పాఠశాల ప్రాంతమంతా జలమయమై పిల్లలు భోజనం చేయడానికి కూడా అనేక ఇబ్బందులు గురయ్యారు అన్నారు అదేవిధంగా బియ్యం పప్పులు ఇతర సామర్థ్యంతా కురుస్తున్న వర్షాలకు నీటి చమ్మతో అవి మెత్తగా తయారవుతున్నాయని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర స్పందించి గురుకుల కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు లేకుంటే గురుకుల పాఠశాల ఆవరణలో ఆందోళన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

మత్స్యకారుల భరోసా నిధులు విడుదల చేయాలి

విశాలాంధ్ర - నక్కపల్లి : మత్స్యకారులకు వేట నిషేధం సమయం ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు చెల్లించాల్సిన మత్స్యకారుల భరోసా వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. గత వైయస్సార్ సిపి ప్రభుత్వం మత్స్యకారుల భరోసా సంవత్సరానికి పదివేల రూపాయలు ఇచ్చేదని ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు కూటమి అధికారంలోకి వస్తే మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం ఇరవై వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర నెలలు అవుతున్నా నేటికీ మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం చెల్లించలేదు దీని కారణంగా మత్స్యకారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే మత్స్యకారుల యొక్క ఆర్థిక పరిస్థితిని, పేదరికాన్ని అర్థం చేసుకుని వెంటనే వేట నిషేధ పరిహారం ఇరవై వేల రూపాయలు చెల్లించాలని ఈరోజు రాజయ్య పేట లో జరిగిన సిపిఎం సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి ఎం.మహేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శంకరరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు కె.కాశీరావు, ఎం.భయ్యన్న,సిహెచ్ సోమేష్, బి.నూకరాజు, జీ.కాశీరావు, కె.భూలోక, పి.రమణ, బి.అప్పలరాజు, ఎం.జాన్, జీ.అంజి, సిహెచ్ తాతాజీ, పి.కాశీ, పి.కోటి తదితరులు పాల్గొన్నారు

పంటలపై తెగుళ్లు ఆశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్‌రావు

విశాలాంధ్ర - కే కోటపాడు : కూరగాయ పంటలపై తెగుళ్ల ఆశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు రైతులకు తెలిపారు. ఆదివారం ఈ మండలం కే సంతపాలెం సూది వలస పాత వలస గ్రామాల్లో ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కూరగాయ పంటల్లో నిలువ ఉన్న నీటిని బయటకు పంపాలి అన్నారు వ్యాధికారిక శిలీంద్రాలను, మరియు చీడపీడలను నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కూరగాయ పంటలపై ఆకు మచ్చ, కాయ కుళ్ళు, బూజు తెగులు, ఉధృతి ఎక్కువగా ఉంటుందని వీటికి ముందు జాగ్రత్త చర్యగా లీటర్ నీటికి 2.5 గ్రాములు సాఫ్ మందును కలిపి రెండుసార్లు పిచికారి చేయాలని అన్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఉద్యాన పంటలకు నష్టం జరగలేదన్నారు. కూరగాయ విత్తనాలు పండ్ల మొక్కలు సబ్సిడీపై అందిస్తామన్నారు. పందిరి జాతి కూరగాయ మొక్కలకు పందిరి వేయటానికి సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట కే.సంతపాలెం సర్పంచ్ చల్లమంగ, ఎఫ్‌పిఓ మెంబర్ ప్రభాకర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పాల్తేరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పనిచేసి పదవీ విరమణ చెందిన కట్టా శ్రీనివాసరావును పలువురు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీనివాసరావు ను పలువురు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తపోవనం పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు, దేవవరపు రఘు, గ్రామ సర్పంచ్ గోసల కృష్ణ, అక్కిరెడ్డి వరహాలు, దేవవరపు శ్రీనివాసరావు, దాసరి అప్పారావు, ఎంఈఓ కే.ఎన్.గాంధీ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి, సెక్రటరీ జి.చిన్నబ్బాయి, మండల అధ్యక్షులు కట్టా శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి వెంకట రమణ, కృష్ణంరాజు పాల్గొన్నారు.

రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - చీడికాడ : మండల కేంద్రంలోని మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశాల మేరకు నేడు సోమవారం, స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైకాపా మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించి అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కొత్త పరిశ్రమలు తీసుకొస్తామంటూ కార్మిక, కర్షకులను నట్టేట ముంచుతున్న అధికార పార్టీ పెద్దలు

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో కొత్త పరిశ్రమలు తీసుకు వస్తామని ప్రజలు ఎవ్వరూ భయపడవద్దని, కార్మిక, కర్షక రంగాన్ని నట్టేట ముంచెందుకే కూటమి ప్రభుత్వ పెద్దలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని, ఎస్.ఇ.జెడ్ లను తీసుకొచ్చి రైతులను, పంట పొలాలను నాశనం చేస్తారా ...?? అని అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ పై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న మండి పడ్డారు. ఆదివారం నిర్వహించిన మీడియా ప్రకటనలో మాట్లాడుతూ రైతులను, ప్రజలను, కార్మికులను, యువతను మోసం చేయాలని చూస్తున్న ఎం.పి సిఎం రమేష్ కుట్రలను చోడవరం, వి.మాడుగుల రైతాంగం తిప్పి కొట్టాలని కోరారు. గోవాడ సహకార చక్కెర ఫ్యాక్టరీని ఆధునీకరించి, క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచి, రైతులకు మద్దతు ధర మరియు ప్రోత్సాహక ధరలను పెంచి చెరకు రైతులను ఆదుకుంటామని 2024 ఎన్నికల్లో సి.ఎం రమేష్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నేడు ఇథనాల్ తయారీ కంపెనీ పేరుతో చోడవరం చక్కెర కర్మాగారాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కట్ట బెట్టాలనే కుట్రలను రైతాంగం త్రిప్పికొట్టాలని విజ్ఞప్తి చేసారు. ఇథనాల్ తయారీపై మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలతో సమావేశమై నిర్ణయం తీసు కుంటామని అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ ప్రకటించడంపై సి.పి.ఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. సహకార చక్కెర ఫ్యాక్టరీ పై 24, 500 మంది సభ్య రైతులు, వెయ్యికి పైగా కార్మిక కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. కార్మిక, కర్షక భాగస్వామ్యం లేకుండా ప్రజా ప్రతినిధులతో నిర్ణయం తీసు కుంటామనడం రైతులను, ప్రజ లను మోసం చేయడ మేనని మండి పడ్డారు. ఫ్యాక్టరీ మనుగడను దెబ్బతియ్యాలని ప్రభుత్వ పెద్దలు తలచినట్లయితే, రైతాంగాన్ని సమీకరించి పోరాటాలతో అడ్డు కుంటామని తెలియజేసారు. క్రషింగ్ నిలిపివేసిన ఏటికొప్పాక, తుమ్మపాల, తాండవ షుగర్ ప్యాక్టరీలు పునరుద్దరణకై చర్యలు తీసుకుంటామన్న అధికార ప్రభుత్వ పెద్దలు, అధికారంలోకి వచ్చాక వాటి విషయం మాట్లాడకుండా ప్రజలను, రైతాంగాన్ని మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు. రికార్డ్ స్థాయిలో క్రషింగ్ జరుగుతున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఇథనాల్ తయారీ అంశాన్ని తీసుకొచ్చి రైతులు, ప్రజలు దృష్టిని మళ్ళించాలనే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల కష్ట సుఖాలు, వారి వాస్తవ భాదలు తెలియని పారిశ్రామిక వేత్త సి.ఎం రమేష్ ఇథనాల్ తయారీ పై ప్రభుత్వం ఇచ్చే భారీ సబ్సిడీని ఉపయోగించుకొని, తన చేతుల్లోకి పరిశ్రమ ఆస్తులను తీసుకోవాలని చూస్తున్నట్లు అర్థమవుతుందని అన్నారు. సిఎం రమేష్ వ్యక్తిగత ప్రయోజనాలకు స్థానిక ఎమ్మెల్యేలు, రైతులు, ప్రజా ప్రయోజనాలను పణంగా పెట్ట వద్దని విజ్ఞప్తి చేశారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం రైతులు, కార్మికులు జిల్లా ప్రజల ప్రయోజనాలను దెబ్బతియ్యాలని చూస్తే అడుగడుగునా ప్రతి ఘటిస్తామని తెలిపారు. ఎస్ఇజెడ్‌ల పేరుతో మాడుగుల, చోడవరం నియోజక వర్గాల్లో పచ్చటి పంట భూములను నాశనం చేసి, భూ కబ్జా ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. జిల్లా ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పరవాడ, అచ్యుతాపురం సెజ్‌ల్లోని ఖాళీ స్థలాల్లో పరిశ్రమలు రాబట్టడానికి ప్రయత్నించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న పరిశ్రమల్లో స్థానికులకు, నిర్వాసితులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్న జీవోను అమలు చేయడం లేదన్నారు. ఇప్పుడు కొత్తగా సెజ్‌లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పి స్తామని చెప్పే కల్లబొల్లి కబుర్లను ప్రజలు నమ్మ వద్దని, సిఎం రమేష్ మాటల్లోని అంత రార్థాన్ని, కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని సి.పి.ఎం. నేత వెంకన్న స్పష్టం చేశారు.